మహేశ్వరం నియోజకవర్గం - బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే సబితారెడ్డి, తదితరులు

బతుకమ్మ ఘాట్ వద్ద..

కూకట్‌పల్లి బతుకమ్మ వేడుకల్లో కుటుంబ సభ్యులతో ఎమ్మెల్సీ నవీన్, తదితరులు

మహా నగరం.. ఓ పూదోట

మహా నగరంలో గురువారం పూల కోలాహలం కొనసాగింది. నగరంలో ఏ మూల, ఏ ప్రధాన కూడలి చూసినా పలు రకాల పూలు జాతర చేశాయి. నగరమంతా పూల సువాసనలతో గుబాళించింది. ఉదయం నుంచి సాయంత్రం పొద్దు పోయేదాకా.. పూల పండుగ ఆడంబరంగా సాగింది. ఈ నేపథ్యంలో నగరం.. ఓ పూదోటగా అవతరించింది. సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని నగరం యావత్తు రకరకాల పూలతో బతుకమ్మలను పేర్చుకొని 'ఒక్కేసి చందమామ ఒక్క జాము ఆయె చందమామ' అంటూ పిల్లలు, యువతులు, మహిళ లంతా ఒక్కచోట చేరి వేడుకను జనరంజకంగా జరుపుకున్నారు. గత ఎనిమిది రోజులుగా కొనసాగుతున్న బతుకమ్మ వేడుక గురువారం సద్దుల బతుకమ్మతో వైభవంగా ముగిసింది

సికింద్రాబాద్‌లో తలసాని ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో...

మలక్‌పేట వాస్తు కాలనీలో సద్దుల బతుకమ్మ వేడుకల్లో..

సికింద్రాబాద్ కర్బలా మైదాన్ ఆవరణలో...

కృష్ణానగర్ 'ఏ' బ్లాక్‌లో ఎవర్‌గ్రీన్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

మన్సూరాబాద్ డివిజన్ ద్వారకానగర్ కాలనీలో..

నగరంలోని బతుకమ్మ ఘాట్ వద్ద..

నెక్లెస్ రోడ్డులోని అంబేద్కర్‌నగర్‌లో..

మానసిక సమస్య నివారణ సామాజిక బాధ్యత

- హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్
- ఎర్రగడ్డలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవ సదస్సు

జస్టిస్ సుజోయ్‌పాల్‌ను సన్మానిస్తున్న వైద్య బృందం

ఎర్రగడ్డ, అక్టోబర్ 10: మానసిక ఆరోగ్య సమస్యతో బాధపడే వాళ్లకు కుటుంబ సభ్యుల ప్రేమానురాగాలు ఎంతో అవసరమని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి, తెలంగాణ రాష్ట్ర న్యాయసేవల ప్రాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిస్ సుజోయ్ పాల్ అన్నారు. ఎర్రగడ్డలోని మానసిక ఆరోగ్య చికిత్సాలయంలో గురువారం జరిగిన ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా సుజోయ్ పాల్ మాట్లాడుతూ, మానసిక ఆరోగ్య సమస్య నివారణను సామాజిక బాధ్యతగా తీసుకోవాల్సిన అవసరం ఉన్నదని పేర్కొన్నారు. అంతకు ముందు ఆయన వైద్య బృందంతో కలిసి మహిళా క్లోజ్డ్ వార్డు, ఫోరెన్సిక్ వార్డును సందర్శించి అక్కడ చికిత్స పొందుతున్న వారితో ముచ్చటించారు. అందుతున్న సేవల గురించి తెలుసుకున్నారు. మెడికల్ పీజీ విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సదస్సులో జిల్లా సెషన్స్ జడ్జి, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పంచాక్షరి, ఎస్సార్‌నగర్ డివిజన్ ఏసీపీ వెంకటరమణ, దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ అనిత, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ పద్మజ, డాక్టర్ సుధారాణి, డాక్టర్ విశ్వన్, ఫణికాంత్, హృషికేశ్, రమేశ్, రఘువీర్, అధ్యాపకులు, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో ఆయుధ పూజ చేస్తున్న సీపీ సీవీ ఆనంద్

సిటీ పోలీసులకు దసరా శుభాకాంక్షలు

- వాహనాలు, ఆయుధాలకు పూజలు చేసిన సీపీ సీవీ ఆనంద్

సిటీబ్యూరో, అక్టోబర్ 10(నమస్తే తెలంగాణ): హైదరాబాద్ సిటీ పోలీస్ సీఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో గురువారం నవరాత్రి దుర్గాష్టమి సందర్భంగా ఆయుధ, వాహన పూజ నిర్వహించారు. నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం కార్ హెడ్ క్వార్టర్స్‌లో నూతనంగా నిర్మించిన పోలీస్ సబ్సిడీ క్యాంటీన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడంలో భాగంగా ఆయుధ పూజలో పాల్గొనడం సంతోషంగా ఉన్నదన్నారు. దుర్గామాత ఆశీస్సులతో అందరు ఆయురారోగ్యాలతో ఉండాలని, ఎలాంటి ఒత్తిళ్లకు లోను కాకుండా విధులు నిర్వర్తించాలని సిబ్బందిని, అధికారులను కోరుతూ సిటీ పోలీసులకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో డీసీపీలు రక్షిత కృష్ణమూర్తి, రాహుల్ హెగ్డే, స్నేహ మేర, శ్వేత, పాటిల్ కాంతిలాల్ తదితరులు పాల్గొన్నారు.


అంబర్‌పేటలోని రాచకొండ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఆయుధ పూజ చేస్తున్న సీపీ సుధీర్‌బాబు

ఆయుధ పూజ చేసిన రాచకొండ సీపీ సుధీర్‌బాబు

సిటీబ్యూరో, అక్టోబర్ 10(నమస్తే తెలంగాణ): దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం అంబర్‌పేటలోని రాచకొండ పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో నిర్వహించిన పూజ కార్యక్రమాల్లో సీపీ సుధీర్‌బాబు పాల్గొని ఆయుధాలు, వాహనాలకు పూజలు చేశారు.

డీఎస్సీ నియామక అభ్యర్థులు జాయినింగ్ రిపోర్టు ఇవ్వాలి

- డీఈవో విజయకుమారి

మేడ్చల్ కలెక్టరేట్, అక్టోబర్ 10: డీఎస్సీ-2024 నియామకాలకు సంబంధించి ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలు తీసుకున్న మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా అభ్యర్థులు మల్కాజిగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర)లో జాయినింగ్ రిపోర్ట్ ఇవ్వాలని జిల్లా విద్యాధికారి విజయ కుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 10వ తేదీన రిపోర్ట్ చేయని అభ్యర్థులు 11వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు జాయినింగ్ రిపోర్ట్ ఇవ్వాలని సూచించారు.

సమాజంలో మార్పునకు మహిళల కృషి అవసరం

- యూజీసీ చైర్మన్ ప్రొఫెసర్ జగదీశ్ కుమార్
- టీఎంవీలో ఘనంగా 19వ కాన్వకేషన్
- పది గోల్డ్ మెడల్స్, 780 మందికి డిగ్రీ అవార్డుల ప్రదానం

మహిళా విశ్వ విద్యాలయ కాన్వకేషన్‌లో యూజీసీ చైర్మన్ ప్రొ. జగదీశ్‌కుమార్, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ. ఆర్.లింబాద్రి, టీఎంవీ వర్సిటీ వీసీ ప్రొఫెసర్ విజ్జులత తదితరులు

సుల్తాన్ బజార్, అక్టోబర్ 10: మహిళలు సమాజంలో మార్పు తీసుకువచ్చేందుకు విశేషంగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్మన్ ప్రొఫెసర్ జగదీశ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు కోఠిలోని తెలంగాణ మహిళా విశ్వ విద్యాలయం 19వ కాన్వకేషన్ వేడుకలను దర్బార్ హాల్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్. లింబాద్రి, ఉస్మానియా యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ రాములు, టీఎంవీ వీసీ ప్రొఫెసర్ విజ్జులత, స్పెషల్ ఆఫీసర్ ప్రొఫెసర్ సరస్వతమ్మలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. పది మంది విద్యార్థినులకు గోల్డ్ మెడల్స్‌ను,780 మంది విద్యార్థినులకు డిగ్రీ అవార్డులను ప్రదానం చేశారు. అనంత రం ఆయన మాట్లాడుతూ, విద్యార్థినులు గొప్ప కలలు కంటూ తాము ఎంచుకున్న మార్గంలో ఉన్నత శిఖ రాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి మాట్లాడుతూ, మహిళా విద్య సమాజానికి ఎంతో అవసరమని నాడే మహాత్మా జ్యోతిరావు పూలే గుర్తించారని, ఆయన గుర్తు చేశారు. మహిళల విద్య ప్రస్తుత సమాజానికి ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో టీఎంవీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ డాక్టర్ శైలజతో పాటు బోధన, బోధనేతరులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు అధ్యాపకులకు యూజీసీ పే స్కేల్స్ అమలు చేయాలి

రాష్ట్ర వ్యాప్తంగా 12 విశ్వ విద్యాలయాలల్లో బోధిస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులకు యూజీసీ పే స్కేల్స్ అమలు చేయడంతో పాటు సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్మన్ ప్రొఫెసర్ జగదీశ్ కుమార్‌ను కాంట్రాక్టు అధ్యాపకులు కోరారు. ఈ మేరకు టీఎంవీలో కాన్వకేషన్ కార్యక్రమానికి విచ్చేసిన ఆయనను రాష్ట్ర ఉన్నత విద్య మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి సమక్షంలో కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం నాయకులు డాక్టర్ ఉపేందర్, డాక్టర్ సనత్, డాక్టర్ క్రిష్ణల బృందం గురువారం మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం నాయకులు డాక్టర్ శేఖర్‌రెడ్డి, డాక్టర్ యాద య్య, డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ అనూరాధ, డాక్టర్ రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

వివాహ ఆహ్వానం

మల్కాజిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, మర్రి మమతారెడ్డి దంపతుల ఏకైక కుమార్తె మర్రి శ్రేయారెడ్డి, ఆదిత్యల వివాహం ఈనెల 27న జరుగనుంది. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డిలు గురువారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసి పెండ్లికి ఆహ్వానించారు.

– మల్కాజిగిరి, అక్టోబర్ 10

దుర్గా పూజోత్సవాల్లో గవర్నర్

బెంగాలీ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బంజారాహిల్స్ రోడ్ నంబర్ 1లో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గాపూజ వేడుకలకు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ గురువారం హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం, అమ్మవారికి పుష్పాంజలి, దేవీ భోగ్ తదితర కార్యక్రమాల్లో గవర్నర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రంజిత్ పాల్, తదితరులు పాల్గొన్నారు. – బంజారాహిల్స్, అక్టోబర్ 10

జలమండలి ప్రధాన కార్యాలయంలో ఆందోళన చేస్తున్న కాంట్రాక్టర్లు

కాంట్రాక్టర్ల బిల్లులను తక్షణమే విడుదల చేయాలి

జల మండలి కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలి.. లేని పక్షంలో ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని తెలంగాణ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ జేఏసీ మీడియా ఇన్‌చార్జి సెక్రటరీ పొల్కం శ్రీనివాస్ పేర్కొన్నారు. పెండింగ్ బిల్లుల విడుదలలో జాప్యాన్ని నిరసిస్తూ జలమండలి ప్రధాన కార్యాలయంలో కాంట్రాక్టర్లతో కలిసి ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో ఇర్ఫాన్, ఇమ్రాన్, ముస్తఫా, మహ్మద్ రషీద్, వీరేందర్, జనార్దన్, సయ్యద్ వాజయోద్దీన్ పాల్గొన్నారు. – అబిడ్స్, అక్టోబర్ 10

ఉస్మానియా దవాఖానలో ..

ఉస్మానియా జనరల్ హాస్పిటల్ యూరాలజీ విభాగంలో దుర్గామాత పూజలను ఆస్పత్రి సిబ్బంది గురువారం ఘనంగా నిర్వహించారు. పూజల్లో విభాగ అధిపతి డాక్టర్ మల్లికార్జున, ప్రొఫెసర్ డాక్టర్ ఎస్సార్కే ప్ర సాద్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆనంద్, అసిస్టెంట్ డాక్టర్లు, జూనియర్ డాక్టర్లు, ఓటీ ఇన్‌చార్జ్ విజయనిర్మల, నర్సింగ్ అధికారి కవిత, ఓటీ బోయ్స్ పాల్గొన్నారు.